ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
శనివారం | 11 జనవరి , 2025 | పేజీలు :06

## కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాల్సిందే

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ‘ఆశా’ల వినతి



వివరాలు మెయిన్‌లో

### బూడిద దుమ్ములో

# ‘నిఘా’ కనుమరుగు!

✻ బుగ్గ గుట్ట రహదారిపై పనిచేయని సిసి కెమారా

**ప్రజాపక్షం/అంతర్గాం :** పెద్దపల్లి జిల్లా అంతర్గాంపాలకుర్తి మండలాల్లోని బసంత్‌నగర్ బుగ్గ గుట్ట బైపాస్ ప్రధాన రహదారిపై నిఘా కనుమరుగైంది. బుగ్గ గుట్ట రహదారికి వెళ్లే బసంత్‌నగర్ రాజీవ్ రహదారి క్రాస్‌రోడ్ వద్ద గతంలో సోలార్ ప్యానల్ ద్వారా పనిచేసే సిసి కెమారాను ఏర్పాటు చేశారు. ఈ ప్రదేశం గుండా బుగ్గ గుట్ట నిర్మానుష్యమైన అటవీ ప్రాంతంలోకి, ఇక్కడి బుగ్గ రామస్వామి దేవాలయంలోకి ప్రజలు వెళ్తుంటారు. రెండు మండలాల ప్రజలు వాహనాల్లో ఇరువైపుల రాకపోకలు సాగిస్తుంటారు. దీనికితోడు నిత్యం ఎన్‌టిపిసి బూడిద లారీలు, ఇసుక ట్రాక్టర్లు నడుస్తుంటాయి. గతంలో బుగ్గ గుట్ట ప్రాంతంలో ఎన్నో నేర సంఘటనలు చోటు చేసుకున్నాయి. రోడ్డు ప్రమాదాలు జరిగాయి. పూర్తిగా నిర్మానుష్యమైన ఈ ప్రాంతం మీదుగా పగటి పూట వెళ్లాలంటేనే ప్రజలు భయపడ్తుంటారు. నేర నియంత్రణ, రోడ్డు ప్రమా





దాల నివారణలో భాగంగా పోలీసులు బసంత్‌నగర్ క్రాస్‌రోడ్ వద్ద సిసి కెమారాను ఏర్పాటు చేశారు. ఈ కెమారా ద్వారా బుగ్గగుట్ట రహదారిపై రాకపోకలు సాగించే వారి కదలికలపై నిఘా పెట్టేవారు. ప్రస్తుతం ఈ నిఘాను మరిచారు. సిసి కెమారాను బూడిద దుమ్ము కమ్మేసింది. కెమారా తీగెలు తెగి నేల వాలింది. కెమారా పనిచేయకపోవడంతో వాహనదారుల రాకపోకలు ఇష్టారాజ్యంగా మారాయి. ప్రధానంగాఎన్‌టిపిసి బూడిదను రవాణా చేసే భారీ లారీలు ఓవర్‌లోడ్‌తో వెళ్తున్నాయి. క్రాస్‌రోడ్ వద్ద నిత్యం లారీలను పార్కింగ్ చేస్తున్నారు. సిసి కెమారా పనిచేయకపోవడంతో పోలీసు, రవాణాశాఖల నిబంధనలు ఇక్కడ అమలు కావడంలేదు. ప్రస్తుత సాంకేతిక యుగంలో సిసి కెమారాల ద్వారా ఎన్నో నేర సంఘటనలను పరిష్కరిస్తున్నారు. సిసికెమారాల ఆవశ్యకతను ప్రజలకు అవగాహన కల్పిస్తూ వాటిని అన్నిచోట్ల అమర్చుకోవాలని సూచిస్తున్నారు. కానీ, ఈ సిసి కెమారా నిర్వహణను మాత్రం గాలికి వదిలివేయడం పట్ల ప్రజలు ఇదేమి నిఘా అంటూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనసిసి కెమారాను బాగు చేసి బుగ్గ గుట్ట రహదారిపై నిఘా ఉంచాలని ప్రజలు, వాహనదారులు అధికారులను కోరుతున్నారు.

### జిల్లా మాధ్యమిక విద్యాధికారి

## ఆకస్మిక తనిఖీ..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**ప్రభుత్వ జూనియర్ కళాశాల లో జిల్లా మాధ్యమిక విద్యాధికారి జాదవ్ పరుశురాం ఆకస్మికంగా కళాశాలను తనిఖీ చేశారు.తనిఖీలో భాగంగా అధ్యాపకులతో విద్యార్థులతో వేరువేరుగా సమావేశం నిర్వహించారు.విద్యార్థులతో ముచ్చటిస్తూ త్వరలో ప్రయోగ పరీక్షలు వార్షిక పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో సమయాన్ని వృధా చేసుకోవద్దని ఒక ప్రణాళిక బద్దంగా చదవాలని ఆపైన అధ్యాపకులతో సిలబస్ ప్రయోగ పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో వాటిపై ఆరా తీశారు.ఈ సారి ప్రతి ప్రయోగాల గదిలో సిసి పుటేజిలను ఏర్పాటు చేసుకోవాలని ప్రిన్సిపల్ కె.గౌతమ్ సూచించారు.కావున విద్యార్థులకు పరీక్షలకు సిద్దము,చేయాలని అధ్యాపకులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బి.విఠల్ వెంకటేశ్వర్ మహేందర్ సాయినాథ్ హరీష్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాపర్‌వైర్లను కొట్టుకుపోతున్న దొంగలు

పొలాల్లో విద్యుత్ మోటార్లకు భద్రత కరువు

వారం వ్యవధిలో రెండుసార్లు జరగడం గమనార్హం



**ప్రజాపక్షం/ఆర్మూర్:** కన్నేశారా చోరీ చేయాల్సిందే. కటిక చీకట్లోను కాపర్ కొట్టేయాల్సిందే. కాదూ కూడదంటే విద్యుత్ వైర్లనయినా దిగమింగేయాల్సిందే. ప్రాణాంతకమని తెలిసినా విద్యుత్ వైర్లతో సయ్యాటలాడతారు. అర్ధరాత్రి మొదలు కూడి కూసేలోపు గప్‌చుప్‌గా ఎత్తుకుపోతారు. లక్షలకు లక్షలు పోసి పంట బాగుకు కొన్న రైతులు ఘొల్లుమంటున్నారు. గురువారం తెల్లవారుజామున మండలంలోని పల్లె (చేపూర్) గ్రామాల్లో సుమారు 35 వ్యవసాయ బావి మోటార్లు ధ్వంసం చేసిరాగి వైర్లను చోరీ చేశారు. జరుగుతున్న వరుస కాపర్ వైర్ చోరీలతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటకు నీళ్లు అందించలేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. వారం వ్యవధిలో 75 విద్యుత్ బావి మోటార్లు వైర్ చోరీకి గురవగా రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పోలీసులు కాపర్ వైర్‌ల చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టాలని రైతులు చేపూర్ పల్లె రెండు గ్రామాల రైతులు కోరుతున్నారు.

### జిడికె వన్ ఇంక్లైన్ చెక్ పోస్టు వద్ద

# లైట్లు ఏర్పాటు చేయండి

✻ బొగ్గు కుప్పలను రోడ్డు మూల మలుపుల వద్ద డంపు చేయొద్దు

✻రాత్రి పూట వాహనదారులు ప్రమాదాలకు గురి కాకుండా చూడండి

✻ సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్



**ప్రజా పక్షం/పెద్దపల్లి ప్రతినిధి:**సింగరేణి ఆర్‌జి వన్ ఏరియా లోని జిడికె వన్ ఇంక్లైన్ రైల్వే అండర్ బ్రిడ్జి నుండి వన్ ఇంక్లైన్ చెక్ పోస్టు రోడ్డు వరకు ఉన్న లైట్లు రాత్రు లందు సరిగా వెలగడం లేదని, వెంటనే ఎల్.ఇ.డి లైట్లు ఏర్పాటు చేసి వాహాన దారులు ప్రమాదాలకు గురి కాకుండా చూడాలని సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేశ్ కుమార్ ఒక ప్రకటన లో ఆర్‌జి వన్ యాజమాన్యం ను కోరారు. అదేవిధంగా ఈ రోడ్డు మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలు ఉండడం వల్ల రాత్రి పూట భారీ వాహానాలు వచ్చేటివి ఏర్పడడం లేదని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, మూల మలుపుల వద్ద బొగ్గు కుప్పలు డంపు చేయకుండ చర్యలు తీసుకోవాలని, ఈ రోడ్డు మీదుగా గోదావరిఖని నుంచి వివిధ కాలనీ లలో ఉన్న కార్మికులు, ఉద్యోగులు వివిధ గనులకు తమ విధులను నిర్వహించేందుకు వెళ్తారని, అదేవిధంగా ముస్త్యాల, సుందిల్ల మరియు జనగామ గ్రామాల ప్రజలు తమ అవసరాల కోసం గోదావరిఖని కి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. రాత్రి పూట వెళ్ళె వారు లైట్ లు లేక పోవడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, కనుక యాజమాన్యం స్పందించి ఎల్.ఇ.డి లైట్లు ఏర్పాటు చేసి ఈ రోడ్డు నుంచి వెళ్ళె వాహనదారులు, ప్రజలకు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ఒక ప్రకటన లో కోరారు.

# ఎంత ఆయకట్టు.. ఎంత మేర నీళ్లిస్తారో చెప్పాల్సిందే..

ప్రజాపక్షం/రామగిరి : రైతులు సాగు చేసే పంటలకు సాగు నీరు అందించే నీటి విధానంపై మంథని ఎమ్మెల్యే స్పష్టత ఇవ్వాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శుక్రవారం కమాన్‌పూర్ మండలం గుండారం రిజర్వాయర్‌ను రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఆయనమాట్లాడుతూ గుండారం రిజర్వాయర్‌లో ప్రస్తుతం ఎనిమది ఫీట్ల మేర మాత్రమే నీళ్లు ఉన్నాయన్నారు. రిజర్వాయర్‌లో 12ఫీట్లు ఉండే కింది ప్రాంతాలకు నీళ్ల విడుదల చేయడంతోపాటు మత్స్యసంపదను కాపాడుకోవడం ఏండ్లుగా ఆనవాయితీగా వస్తోందన్నారు.అయితే జనవరి పదో తారీఖు వచ్చినా ఇప్పటి వరకు శ్రీరాంసాగర్ నీళ్లు రాలేదని, అసలునీళ్లు వస్తయా రావా అనే మీమాంసలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారని అన్నారు. గత ఏడాది సైతం గుండారం రిజర్వాయర్ ద్వారా నీళ్లు వస్తాయనే నమ్మకంతో పంటలు సాగు చేస్తే నీళ్లు లేక పంటలన్నీ ఎండిపోయయని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



అయితే సాగునీటి విషయంలో ఇప్పటి వరకు మంత్రి స్పందించలేదని, ఏమీ మాట్లాడటం లేదన్నారు.కనీసం కలెక్టర్ ద్వారానైనా ప్రకటన చేయించలేదన్నారు. రెండురోజుల క్రితం ఎస్సారెస్పీఈఈ సాగునీటి విషయంపై మీటింగ్ పెట్టినట్లు పత్రికల్లో చూశానని, కానీ ఎలాంటి స్పందన లేదన్నారు. ఈ విషయంపై ఈఈని కలిస్తే రెవెల్లి వరకు నీళ్లు వచ్చాయని, రేపు సాయంత్రం వరకు నీళ్లు వస్తాయని చెప్పినట్లు ఆయన తెలిపారు.కానీ కేవలం 400నీళ్లు వస్తే అవి ఇక్కడి వరకు అందవన్నారు. పదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం శ్రీరాంసాగర్, ఎస్సారెస్పీల ద్వారా గుండారం రిజర్వాయర్‌లోకి నీటిని అందించి రెండు పంటలు సాగు చేసుకునే విధంగా నీళ్లు అందించామని తెలిపారు. ఈనాడు మంత్రి మాత్రం సాగునీటి విషయంలో మాట్లాడటం లేదని, మా మాటలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ నియోజకవర్గంలో 80శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవించే ఎస్సీ ఎస్టీ బీసీల ఆకలి తీర్చాలనే ఆలోచనతోనే ప్రజాజీవితంలోకి వచ్చామని, ఆనాడు అధికారంలో ఉన్నప్పుడు పనులు చేసి దగ్గరయ్యమని, ఈనాడు ప్రతిపక్షంలో ఉండి ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నామన్నారు. మంత్రిగా ముఖ్యమంత్రితో పొగిడించుకుంటున్న మంత్రి ఇక్కడి రైతుల గురించి ఎందుకు ఆలోచన చేయడం లేదని ఆయన ప్రశ్నించారు.ఇప్పటికైన మంత్రి స్పందించి ఎంత ఆయకట్టుకు నీళ్లు ఇస్తరో...ఎక్కడి వరకు నీళ్లు ఇస్తరో మత్స్య సంపదను ఎలా కాపాడుతారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈసారి వానాకాలంలో సైతం పంట దిగుబడి తగ్గిందని, ప్రభుత్వం ఇచ్చే బోనస్ ఫలితం కూడా లేదని, బోనస్ కోసం రైతులు ఇంకా ఎదురుచూస్తున్నారని ఆయన తెలిపారు. యాసంగి సీజన్‌లో సాగునీటి విషయంపై వెంటనే స్పష్టత ఇచ్చి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తాటికొండ శంకర్, మండల యూత్ అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మాజీ జెడ్పిటిసి మేకల సంపత్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, రామగిరి మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంకేష్ రవీందర్, నాయకులు పోలు దాసరి సాయికుమార్, జాబు సతీష్, రాచకొండ చంద్రమౌళి, ఆకుల గట్టయ్య, రాచకొండ రవి, కొండ వెంకటేష్, ఆకుల కిరణ్, తోడేటి రాజీర్, బొల్లపల్లి శంకర్ గౌడ్, సింగం శ్రీనివాస్, తోట రాజ్ కుమార్, దండే రమేష్, పంతకాని రవి, ఆకుల తిరుపతి, పిడుగు రాజేందర్ పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

ప్రజాపక్షం/కాగజ్‌నగర్‌రూరల్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా స్నేహా భావాన్ని పెంపొందిస్తాయని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా మాజీ ఇంచార్జి జిల్లా జడ్పి చైర్మన్ కోనేరు కృష్ణారావు అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ మండలం చింతగూడ కోయవాగు గ్రామంలో యువకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కెకె క్రికెట్ టోర్నమెంట్‌ను కోనేరు కృష్ణారావు ముఖ్య అతిథిగా ప్రారంభించి మాట్లాడారు.మాజీ జిల్లా కోప్షన్ సభ్యులు సిద్దిక్, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు మహబూబ్‌ఖాన్, చింతగూడ గ్రామ ఎక్స్ ఎంపిటిసి నికూరె నాగేందర్, నాయకులు కలీం, గోవిందుల రాజు, దుంద్ర వెంకన్న, హైమద్, రావుల శ్యాంసుందర్ క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ముందస్తు సంక్రాంతి సంబురాలు

ప్రజాపక్షం/ మంచిర్యాల : మంచిర్యాల పట్టణంలో గల శ్రీచైతన్య పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబురాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులు వివిధ రకాల వేషధారణతో బసవన్నలు, హరిదాసు, రంగవళ్ళులతో అలరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జోబిన్ మాట్లాడుతూ దేశంలో నిర్వహించే ప్రతి పండగకు ఒక ప్రత్యేకత ఉంటుందని, అందులోనూ రైతులు పండించిన పంటలు చేతికి వచ్చి అనంతరం సంబురంగా చేసుకునే మొదటి పండగా సంక్రాంతి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ నాగేశ్వర్ రావు, ఇంచార్జిలు జోనల్ పిఇటి రాజేందర్. ఎఒ విలాస్, ఉపాధ్యాములు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాపక్షం/పాలకుర్తి : పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని ఈసాలతక్కళ్లపల్లిలో పలు అభివృద్ధి పనులను రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ శుక్రవారం ప్రారంభించారు. డీఎంఎఫ్‌టీ నిధులు రూ.1.10 కోట్లతో సిమెంటు రోడ్డు నిర్మాణం, రూ.10.20 లక్షలతో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రహరీ నిర్మాణం, ఎస్‌డీఎఫ్ నిధులు రూ.5 లక్షలతో కాలువ నిర్మాణం, డీఎంఎఫ్‌టీ నిధులు రూ.5 లక్షలతో చెరువు వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఎంపీడీవో అల్లంకి పూర్ణచందర్‌రావు, తహసీల్దారు జ్యోతి, పంచాయతీరాజ్‌శాఖ డీఈ అప్పల నాయుడు,ఎఈ రఫూఫ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుముక్కెరశ్రీనివాస్ పాల్గొన్నారు.

## మన్నెగూడెం ప్రజలకు అన్ని విధాలా అండగా ఉంటా

ప్రజాపక్షం/నెన్నెల:మన్నె గూడెం ప్రజలకు అన్ని విధాల అండగా ఉంటానని, ప్రజా సేవ చేస్తూ తన తండ్రి ఆశయాలను ముందుకు తీసుకెళ్తానని మండల కాంగ్రెస్ నాయకులు బొమ్మెన హరీష్ గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని మన్నెగూడెం గ్రామ ప్రజలకు మాజీ ఎంపిపి, తన తండ్రి మండల ప్రజల గుండెల్లో చెరగని ఒక స్థానం సంపాదించుకుని ఏవిధంగా సేవా చేశారో అదే విధంగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవా చేస్తానని అన్నారు. తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ ప్రజా సేవలో ముందు ఉంటానని, మన్నెగూడెం గ్రామానికి అన్ని విధాల సహాయ సహకారాలు చేస్తూ బెల్లంపల్లి ఎంఎల్ఏ గడ్డం వినోద్ వెంకటస్వామి ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తామని అన్నారు. అనంతరం అమరుడు శ్రీనివాస్ గౌడ్‌కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మన్నె గూడెం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగయ్య, గంగయ్య, గణేష్, శంకర్, సంధ్య, రాజశేఖర్, బలరామ్, సోని, నర్సయ్య, లింగయ్య, అంకయ్య, భీమయ్య, వినోద్, విలాస్, ప్రేమ్ సాగర్, రాజలింగు, చంద్రయ్య, తుక్కయ్య, చిన్న భీమయ్య, సురేష్, మల్లయ్య, బొందయ్య, రాజం, చిన్నయ్య, చిన్న భీమయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గని విస్తరణపై సమీక్ష



ప్రజాపక్షం / శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ప్రాంతంలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏరియాలోని ఉపరితల గని విస్తరణపై ఏరియా జనరల్ మేనేజర్ ఎల్‌వి సూర్యనారాయణ, ఫారెస్ట్ డివిజనల్ ఆఫీసర్ సర్వేశ్వర రావు తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం జిఎం మాట్లాడుతూ ఉపరితల గని విస్తరణలో భాగంగా 164 హెక్టార్ల అటవీ భూమికి అనుమతులు లభించాయని, అటవి అనుమతులతో ఉపరితల గని యొక్క ఉత్పత్తి ఉత్పాదకత మరింత పెరుగుతుందని తెలియజేశారు. ఏరియా ఉపరితల గని ఎస్ఒటు జిఎం ఎన్. సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ టి. శ్రీనివాస్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి , ఫారెస్ట్ అధికారి చంద్రమణి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రత్నాకర్ పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎంఎల్‌సిగా నరేంద్రరెడ్డిని గెలిపిద్దాం



ప్రజాపక్షం/ జైపూర్ : పట్టభద్రుల ఎంఎల్‌సిగా నరేంద్ర రెడ్డిని గెలిపించాలని ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొంకటి శేఖర్ అన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా విద్యార్థి సంఘం అధ్యక్షుడు సతీష్, రాష్ట్ర అధ్యక్షుడు శేఖర్ ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి విద్యార్థి సంఘం తరఫున ఐబి చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆవరణలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక విద్యా సంస్థలను స్థాపించి ఎస్‌సి, ఎస్‌టి, బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ఫీజులో రాయితీ కల్పించి నాణ్యతతో కూడిన విద్యను అందించిన నరేందర్ రెడ్డిని ఎంఎల్‌సి ఎన్నికల్లో గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నరేందర్ రెడ్డి కల్పించిన రాయితీలతో అనేకమంది విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ప్రభుత్వ ఉద్యోగులుగా అంతేకాకుండా ప్రైవేటు రంగాల్లో కూడా ఉన్నత స్థానంలో స్థిరపడ్డారని తెలియజేశారు. చదువుకున్న వ్యక్తిని ఎంఎల్‌సిగా గెలిపిస్తే ఉద్యోగాల నియామకాల్లో, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్ వచ్చే విధంగా కృషిచేసి నిరుద్యోగ నిర్మూలనకు విద్యార్థుల సమస్యల మీద నిరంతరం పోరాడడం జరుగుతుందని తెలియజేశారు. విద్యార్థి సంఘం నాయకులు మహేష్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలెప్పుడు?

ప్రజాపక్షం /సిర్పూర్ టి : మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని సిర్పూర్ (టి) మండలం మధ్యాహ్న భోజనం కార్మికుల సంఘం (ఎఐటియుసి) మండల అధ్యక్షురాలు ఎర్ర కాంత అన్నారు. శుక్రవారం రోజున మధ్యాహ్న భోజనం కార్మికుల సమస్యలను ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎంఎల్‌సి దండే విఠల్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్లో ఉన్న వేతనాలు రాక అప్పులు చేసి పిల్లలకు వంటలు చేస్తున్నారని, మార్కెట్‌లో కోడిగుడ్డు ధర రూ.8 ఉంటే ప్రభుత్వం రూ.5 మాత్రమే చెల్లిస్తుందని దీంతో అప్పులు చేసి విద్యార్థులకు భోజనం అందించాల్సి వస్తుందని అన్నారు. జూన్ నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లును వెంటనే విడుదల చేయాలని, లేని పక్షంలో ఈనెల 15వ తేదీ నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం రూ. 10000 ఇవ్వాలని, కార్మికులకు ఇఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని కోరారు.

## విద్యార్థులకు రంగవల్లి పోటీలు

ప్రజాపక్షం/నెన్నెల :మండల కేంద్రంలోని లోటస్ పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా శుక్రవారం విద్యార్థులకు రంగపల్లి పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు కొండపర్తి వెంకటేష్, ఉపాధ్యాయులు మౌనిక, జ్యోతిర్మయి, సుమశ్రీ, అఖిల, వనిత, పుష్పలత, ధనలక్ష్మి , నవ్య, సంకీర్తన విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎంపివి వైరస్‌పై అవగాహన

ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్‌కె 7 గనిలో సింగరేణి ఉద్యోగులకు హెచ్‌ఎంపివి వైరస్ మీద అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.సింగరేణి ఏరియా హాస్పిటల్ డాక్టర్ లోకనాథ్ రెడ్డి హాజరై ఉద్యోగులకు వైరస్ గురించి అవగాహన కల్పించారు. గని మేనేజర్ తిరుపతి, రక్షణ అధికారి సంతోష్ రావు, ఎఐటియుసి నాయకులు ఫిట్ సెక్రటరీ మారేపల్లి సారయ్య, బానయ్య, వెంటిలేషన్ ఆఫీసర్ జగదీష్ రావు, అండర్ మేనేజర్లు రవీందర్,రాము,బాలకృష్ణ,రాజు, ఇంజనీర్లు ప్రవీణ్, రమేష్‌ఉన్నారు.

## భట్టుపల్లి పాఠశాల క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాపక్షం/కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండలంలోని భట్టుపల్లి ప్రాథమిక ప్రత్యేక క్యాలెండర్ 2025 ను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొమ్ము లక్ష్మి నారాయణ చేతుల మీదుగా ఆవిష్కరణ చేసి పాఠశాలలో సంక్రాంతి ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ పాల్గొని మాట్లాడారు. ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది మండల విద్యాధికారి ప్రభాకర్‌నుసన్మానించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అనురాధ, టియూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శాంతికుమారి, సీనియర్ ఉపాధ్యాయులు టి. నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు పెరుగు విలాల్, సత్యనారాయణ, పుష్పలత, రాజేష్, ఎఐపిసి చైర్మన్ మల్లీశ్వరి, విఒ లత, భట్టుపల్లి మాజీ సర్పంచ్ ఉమా, మాజీ ఎంపిటిసి పోశయ్య, వార్డు మెంబర్ శంకర్, పిరిసింగుల తిరుపతి, వంగరి ప్రవీణ్, మరిశెట్టి రాజేష్, రామిల్ల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## బసంత్‌నగర్ పాఠశాలలో వేడుకలు

ప్రజాపక్షం/పాలకుర్తి: పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలంలోని బసంత్‌నగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలను విద్యార్థులు శుక్రవారం జరుపుకున్నారు. పాఠశాల అవరణలో విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రిదేవి, వ్యాయామ ఉపాధ్యాయుడు సోమశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామగుండాన్ని స్టడీ హబ్‌గా చేస్తా!

ప్రజాపక్షం/రామగుండం: రామగుండం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో సంక్రాంతి సంబరాలను శుక్రవారం జరుపుకున్నారు.రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్ ముఖ్య అతిథిగాపాల్గొన్నారు. ఎమ్మెల్యే దంపతులు మక్కన్‌సింగ్, మనాలి ఠాకూర్‌లకు ఉపాధ్యాయులు, విద్యార్థులుస్వాగతం పలికారు. రూ.2.50 కోట్లతో పాఠశాల నూతన భవనం ఏర్పాటు చేస్తామన్నారు. ప్రధానోపాధ్యాయురాలు అజ్మీరా, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**ప్రజాపక్షం/ గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లో ట్రాన్స్ఫార్మర్ ల మరమ్మత్తుల కారణంగా శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఎ ఈ రాకేష్ కుమార్ తెలిపారు. దీనివల్ల గొల్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలోగల గొల్లపల్లి, అగ్గిమల్ల, రాఘువపట్నం, రాపల్లి, గంగాదేవి పల్లి, గుంజపడుగు, వెనుగుమట్ల గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## బిజెపి మండల అధ్యక్షుడిగా రెండోసారి ఎన్నిక

**ప్రజాపక్షం/ మల్లాపూర్ :** భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడిగా గోపిడి శ్రీనివాస్ రెడ్డి రెండవసారి ఎన్నికయ్యారు. ఈ మేరకు అధిష్టానం శుక్రవారం రెండోసారి మండల అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులు అందజేశారు. తనపై నమ్మకం ఉంచి రెండోసారి మండల అధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ లకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ రావు, నియోజకవర్గ కన్వీనర్ సుఖేందర్, మండల ఇంచార్జీ శ్రీనివాస్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ ఉజ్వల భవిష్యత్తుకు మరింత శాయశక్తుల పనిచేసి బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రెండోసారి శ్రీనివాస్ రెడ్డి నియమాకం పట్ల బిజెపి నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## టియుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం/తిర్యాని :** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ తిర్యాని శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం డైరీ, క్యాలెండర్‌ను తిర్యాని తహాశీల్దార్ సూర్యప్రకాష్‌రావు ఆవిష్కరించారు. అనంతరం టియూటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు గేడం జనార్ధన్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని, పెడింగ్ కరువు భత్యాలను వెంటనే విడుదల చేయాలన్నారు. సిఆర్‌టి, సమగ్ర శిక్షణ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మేన భరత్, మండల అధ్యక్షులు కోట్నాక ప్రవీణ్ కుమార్, సభ్యులు దేవుషా, నగేష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేర్చాలి

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా యువతకి యూత్ డిక్లరేషన్ పేరుతో ఇచ్చిన ఐదు హామీలను నెరవేర్చాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారంకలెక్టరేట్ ఎఒ మధుకర్‌కు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, జాబ్ క్యాలెండర్ ద్వారా నియమకాలు చేపడతామనిహామీలు ఇచ్చారని, ఒక్క హామీ నెరవేర్చక యువతను మోసం చేస్తుందని విమర్శించారు. డివైఎఫ్ఐ కొమురం భీం జిల్లా అధ్యక్షులు గెడం టికనంద్ కార్యదర్శి గొడిసెల కార్తీక్ ఉన్నారు.

# అంగరంగ వైభవంగా ముక్కోటి ఏకాదశి పూజలు



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో గల శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు జరిగాయి. కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష సతీ సమేతంగా విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బొంకూ రి శంకర్ ఆలయ ప్రధాన అర్చకులు రంగాచార్యులు ఆలయ కమిటీ సభ్యులు భక్తులందరూ కలిసి వైకుంఠ ఏకాదశి సేవజరిపించారు. ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భక్తుల సంఖ్య క్రమక్రమంగా పెరుగుతుంది . ఆలయ కమిటీ సభ్యులు ప్రభాకర్, కోటగిరి శ్రీకాంత్, రాజ్ కుమార్, సురేష్, రాజ ప్రసాద్, శివ ప్రసాద్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బీర్‌పూర్:** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలంలోని శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం నందు శుక్రవారం ముక్కోటి ఏకాదశి స్వామివారి ఉత్తర స్వామి ఉత్తర ద్వార దర్శనం అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని తరలివచ్చారని కార్యనిర్వహధికారి తెలిపారు. అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు



**కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని గౌతమ్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సందర్భంగా ముందస్తు వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయ సిబ్బంది కలిసి వివిధ ముగ్గులతో రంగులు నింపి గొబ్బెమ్మలు పెట్టి సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. ఈ సందర్బంగా గౌతమ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ యం.ఎ గఫార్ మాట్లాడారు. పాఠశాల ప్రెసిడెంట్ యం.ఎ కిజర్,కరస్పాండెంట్‌యం.ఎగఫార్, జాయింట్ సెక్రటరి, యం.ఎ అఫ్రోజ్, పాఠశాల ప్రిన్సిపాల్ గోపి మారసి, క్రిస్టినా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

**సంక్రాంతి సంబరాలు...**

కోరుట్ల పట్టణంలోని ఎంపిపిఎస్ యేస్కోని గుట్టలో ముందస్తు సంక్రాంతి వేడుకలు జరిగాయి. పిల్లలకు రంగవల్లిక పోటీలు నిర్వహించి బహుమానాలు ప్రధానం చేసి భోగి మంటలు వేసి విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రాంతవాసులు సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.



**గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని చాణక్య ప్రైమరీ పాఠశాలలో సంక్రాంతి సంబరాలను పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిశాంత్ రెడ్డి, కొండ వెంకటేష్ గౌడ్, నేరెళ్ల మహేష్, కొంద్ర గంగారెడ్డి, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**గోదావరిఖని :** గోదావరిఖనిలోని శ్రీకోదండ రామాలయంలో రామగుండం ఎమ్మెల్యే దంపతులు మక్కన్ సింగ్, మనాలి ఠాకూర్‌లు శుక్రవారం ముక్కోటి ఏకాదశి పూజలు నిర్వహించారు. వైకుంఠ ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకున్నారు. నియోజకవర్గం అభివృద్ధితోపాటు ప్రజలకు సుఖ సంతోషాలు కలగాలని స్వామి వారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**రామగిరి :** ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు శ్రీ



పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల శీను బాబు అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలకు రామగిరి మండలం లద్నాపూర్ గ్రామంలో స్వయంభు వెలిసిన శ్రీ గోదా రంగనాయక స్వామి ఆలయంలో ఉత్తర ద్వారా దర్శనం ద్వారా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి దుద్దిల్ల శ్రీను బాబు అభిషేక కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సెంటినరీ కాలనీ లో శ్రీ కోదండ రామాలయం,శ్రీ షిర్డీ సాయి బాబా ఆలయంలో సాయిబాబాను దుద్దిల్ల శ్రీను బాబు దర్శించుకున్నారు. రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రొడ్డ బాపన్న, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోట్ల తిరుపతి యాదవ్, ఆరెల్లి కొమురయ్య గౌడ్, గంట వెంకట రమణారెడ్డి కాటం సత్యం, ముస్త్యల శ్రీనివాస్, వనం రామచంద్రరావు, ఉడుత శంకర్ యాదవ్, సిద్ధం రామ్ నారాయణ, బంకు మల్లేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

**గోదావరిఖని :** ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని రామగుండం ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు మక్కన్‌సింగ్ కుటుంబసభ్యులతో కలిసి ధర్మపురిలోని శ్రీలక్ష్మీ నరసింహాస్వామిని శుక్రవారం దర్శించుకున్నారు. ఉత్తర ద్వారం గుండా



స్వామి వారిని దర్శించుకొని పూజలు చేశారు. ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు మక్కన్‌సింగ్‌కు స్వాగతం పలికారు. ఆలయ పూజారులు ఎమ్మెల్యే దంపతులు మక్కన్‌సింగ్, మనాలి ఠాకూర్‌లకు స్వామి వారి చిత్రపటాన్ని అందించి శాలువాతో సత్కరించారు.

**జన్నారం :** జన్నారం మండలంలోని కలమడుగు వివేకానంద పాఠశాలలో ముందస్తు



సంక్రాంతి సంబరాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలు అందమైన రంగవల్లులతో అలంకరించారు. సంక్రాంతి పండుగ విశిష్టత తెలుపుతూ వేసిన ముగ్గులకు బహుమతులు అందజేయడం జరిగింది. మొదటి బహుమతి మమత, రెండవ బహుమతి సుజాత, మూడవ బహుమతులు రచిత, వేదశ్రీ లు గెలుచుకోగా వీరికి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ మోహన్ రెడ్డి బహుమతులను అందజేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు కవిత, జోష్నలున్యాయనిర్ణేతలుగావ్యవహరించారు. పాఠశాల ప్రిన్సిపల్ సతీష్‌గౌడ్, ఇంచార్జ్ తిరుపతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్ :** మంచిర్యాల పట్టణంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా శుక్రవారం అన్ని ఆలయాల్లో భక్తులకు ఉత్తర ద్వారదర్శనంతో పాటు ప్రత్యేక పూజాకార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా తెల్లవారు జాము నుండే భక్తుల తాకిడి దర్శనార్థం పెరగడంతో పట్టణంలోని విశ్వనాథ ఆలయం, గోదావరి నది తీరంలోని గౌతమేశ్వర రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయం, పాత మంచిర్యాలలోని రామలింగేశ్వరాలయం, హైటెక్‌సిటిలోని హరిహర క్షేత్రంతో పాటు అన్ని ఆలయాల్లో ఉత్తర ద్వారా దర్శనంకు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.



**ప్రజాపక్షం/మంచిర్యాలటౌన్ :** మంచిర్యాల వాసవిక్లబ్స్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినంను పురస్కరించుకుని మహిళలకు రంగవల్లి ముగ్గుల పోటీలను నిర్వహించారు. స్థానిక వైశ్య భవన్‌లో మంచిర్యాల వాసవి వనితక్లబ్, వాసవిక్లబ్, వాసవి కపుల్స్‌క్లబ్ సంయుక్తంగా మహిళలకు చుక్కల ముగ్గుల పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. ముగ్గుల పోటీలను నిర్వహించి ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ రంగవల్లి కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, క్యాబినెట్ వైఎస్‌గవర్నర్ పుల్లూరి బాలమోహన్, రీజియన్ సెక్రటరి నలుమాసు ప్రవీణ్, జోన్ చైర్మన్లు రావుల సత్యనారాయణ, తాటిపెల్లి సాయివర్ధన్, వాసవి వనితక్లబ్ అధ్యక్షురాలు మల్యాల సంగీత, కార్యదర్శి కుక్కుడపు గాయత్రి, కోశాధికారి గుండ సునీత, వాసవిక్లబ్ అధ్యక్షుడు కొత్త సురేందర్, కార్యదర్శి చిలువేరు మహేష్, కోశాధికారి రాచకొండ సత్యనారాయణ, కపుల్స్‌క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల్ల ఉమా రాణి సూర్యనారాయణ, కార్యదర్శి బజ్జూరి శ్రీనివాస్, కోశాధికారి ఎల్లంపల్లి శ్రీనివాస రావు, జిల్లా అధికారులు నాగిశెట్టి జ్యోతి, రేణికుంట్ల స్వప్న, వుత్తూరి రమేష్‌ఉన్నారు.

**మంచిర్యాలటౌన్ :** మంచిర్యాల హైటెక్‌సిటిలోని హరిహరి క్షేత్రంలో భక్తులకు శుక్రవారం విజయం ఈ క్లబ్ బిజోన్ వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ప్రసాదం పంపిణీ చేశారు. ప్రసాదంను2024 కార్యదర్శి బొద్దుకూరి స్వప్న భర్త శ్రీనివాస్ పుట్టినరోజు సం దర్భంగా నిర్వహించారు. రీజియన్ చైర్మన్ కేశెట్టి వంశీకృష్ణ, జోన్ చైర్మన్ మేడి లావణ్య, విజయం ఈ క్లబ్ బిజోన్ అధ్యక్షురాలు నూక రమాదేవి, కార్యదర్శి బండ శ్రీలత, కోశాధికారి అర్చన తదితరులు పాల్గొన్నారు.

## రేపు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 12 న మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పాత శ్రీనివాస్, ముక్క కృష్ణమూర్తిలు శుక్రవారం తెలిపారు. మకర సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఆదివారం ఆసిఫాబాద్ పట్టణంలోని స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహించే ముగ్గుల పోటీల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ముగ్గుల పోటీలో గెలుపొందిన ముగ్గురు విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు పేర్కొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో ముగ్గులు, పతంగుల పోటీలు..

జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బాలికలకు రంగవల్లుల పోటీలు, బాలురకు పతంగుల పోటీలు నిర్వహించారు. రంగవల్లల పోటీల్లో 52 మంది బాలికలు పాల్గొన్నారు.పాఠశాల మాతృమండల సభ్యులు కాంద్రె దుర్గ, కల్లూరి వైష్ణవి, కట్కూరి స్వాతి,పల్లెర్ల అఖల, కమిటీ సభ్యులు మధూకర్, గుర్రాల హరిప్రియ, పాఠశాల హితైషుడు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందచేశారు.

## వర్గీకరణను అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు

**ప్రజాపక్షం/చెన్నూరు :** ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో నిర్వహించబోయే వేల గొంతులు, లక్ష డప్పుల మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.చెన్నూరు పట్టణ కేంద్రంలోని చెన్నూరు ప్రెస్‌క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాదిగ నాయకులు మాట్లాడారు. మాదిగల హక్కుల సాధన కోసం ముప్పై ఏళ్ల మందకృష్ణ మాదిగ పోరాటం సుప్రీంకోర్టు ధర్మాసనం న్యాయమైనదిగా పేర్కొని, ఎస్‌సి వర్గీకరణ భాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించగా, అట్టి వర్గీకరణను అడ్డుకునేందుకు కొందరు నాయకులు కుట్రపన్నుతూ మంత్రి పదవి కోసం మాల సోదరులను రెచ్చగొట్టి మాదిగలపై విషం చిమ్ముతున్నారనిఆరోపించారు. వచ్చే నెల 7న జరగబోయే మహాసభతో స్పష్టం చేస్తామన్నారు. ఎంఆర్‌పిఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు చెన్నూరి సమ్మయ్య మాదిగ, బెల్లంపల్లి నియోజకవర్గ సిపిఐ నాయకుడు రేగుంట చంద్రశేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నూతనగ్రామపంచాయతీ ఏర్పాటు చేయాలని వినతి..

ప్రజాపక్షం/నిర్మల్ రూరల్:నిర్మల్ జిల్లా దిలావార్పూర్ మండలం మాడెగం గ్రామ అనుబంధ గ్రామ పంచాయతీ గా ఉన్న కదిలే గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామ ప్రజలు శుక్రవారం నిర్మల్ డిసీసీ అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు ని మర్యాదపూర్వకంగా కలిసి తమ కాండ్లి గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.డిసిసి అధ్యక్షుడు సానుకులంగా స్పందించి ప్రత్యేక గ్రామ పంచాయతీ ఏర్పాటు కు కృషి చేస్తా న్నాని అన్నారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి,మాజీ ఎంపీపీ పాల్దె అనిల్,మాజీ ఏఎంసీ చైర్మన్ దేవేందర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు తక్కల విద్యా సాగర్ రెడ్డి,మాజీ ఎఎంసి చైర్మన్ ఏనుగు లింగరెడ్డి,గ్రామస్థులు వెంకట్ రావు,దత్తు పటేల్ ఉన్నారు.

## నూర్ బాషా కార్యవర్గంకు ఎఎంసి మాజీ డైరెక్టర్ సన్మానం



ప్రజాపక్షం/వేములవాడ టౌన్: వేములవాడ రూరల్ మండలం హన్మాజిపేట నూర్ బాషా సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మహమ్మద్ శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నూర్ బాషా సంఘం అధ్యక్షులు మహమ్మద్ హైమద్, క్యాషియర్ గా మహమ్మద్ సాజిద్, గౌరవ అధ్యక్షులు మహమ్మద్ రఫిక్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజ్జు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షేబ్బీర్, సభ్యులు షాదు, అజ్జు, ఇర్ఫాన్, హబీబ్, షారుక్, అజీద్, బాబు, మజీద్, ఇస్తఫా, జావీద్, సమీర్, సల్మాన్, షాదుల్లా, సాదిక్, లతీఫ్, సాజిద్, బాబు,అన్వర్, ఖాజా బాయ్, హోలీ మహమ్మద్‌లు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్ విజయ్ మృతి బాధాకరం

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:సీనియర్ జర్నలిస్ట్ విజయ్ హఠన్మరణం చెందడం బాధాకరమని, ఆయన సేవలు మరవలేనివని ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు అంతడుపుల రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఉదయం విజయ్ గుండెపోటుతో హఠన్మారణం చెందడంతో జిల్లా జర్నలిస్టులు తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్థివదేహానికి ప్రెస్‌క్లబ్ కమిటీ, వెల్ఫేర్ కమిటీ, స్టాఫ్ రిపోర్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కుటుంబాన్ని ఓదార్చారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్ట్ విజయ్ కబురు, ఆంధ్రభూమి మన తెలంగాణ, అక్షర విజేత జర్నలిస్ట్‌గా పని చేశారని, సమాజానికి ఉపయోగపడే ఎన్నో కథనాలు, వార్తలు రాసారని, ఆయన లేకపోవడం పత్రికా లోకానికి తీరనని లోటన్నారు. అకస్మాత్తుగా చనిపోవడం బాధాకరమన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామన్నారు. అనంతరం అంత్యక్రియల్లో జిల్లా జర్నలిస్ట్‌లు పాల్గొన్నా రు.

## రైతుసంక్షేమమా.. కాలయాపనలతో కాలక్షేపంగా..

* మింగుడు పడని ప్రభుత్వ పనతీరు
* చెప్పిందే చెప్పుడు చేసేది ఎప్పుడో?
* ప్రభుత్వ పనితీరుపై రైతుల నిరసన



ప్రజాపక్షం/నందిపేట్ :దేశంలో అన్నిరాజకీయ పార్టీలు తాము రైతులసంక్షేమం కోసం పాటుపడతామని చెబుతున్నా రైతు సంక్షేమం కోరుకుంటుందా, రైతుల సంక్షోభం కోరుకుంటుందా తెలియని పరిస్తితి నెలకొంది. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటిదేనని అన్నివాగ్దానాలకే పరిమితం అవుతున్నాయని చెప్పిందే చెబుతూ కాలయాపనతో కాలం వెళ్ళదీస్తుందని వారి పనితీరు చెబుతుందని అటు రాజకీయ పార్టీలు, మరోవైపు రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నిక సమయంలో ఇచ్చిన హామీలు మాటలకే పరిమితం అవుతున్నాయని విమర్శలు వస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకివచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని ఎన్నికల సమయంలో విస్తృత ప్రచారం చేసింది. రైతుభరోసా పెంచి ఇస్తామని, రెండులక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని, సకాలంలో వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తామని, వారం రోజుల లోపల్ల డబ్బులు బ్యాంకు ఖాతాలోవేస్తామని, పంట నష్టపరిహారంచెల్లిస్తామని ఇలా రైతుల కోసంఎన్నో హామీలు ఇచ్చింది. నమ్ముకున్నరైతన్న కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించి నట్టేట ముంచుతుందని తీరా ఏ ఒక్క సమస్యపూర్తిగా అమలు చేయడం లేదని ఇదేనా రైతు సంక్షేమం అంటు రైతులు ప్రశ్నిస్తున్నారు. రైతు భరోసా ఒక్క పంటకు గత ప్రభుత్వం ఎకరానికి రూ. 5 వేలు సకాలంలో చెల్లించింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎకరాకు రూ. 7500 పెంచి ఇస్తామని హామీ ఇచ్చింది. ఖరీఫ్ పంట వేసేటప్పుడు పెట్టుబడి సహాయం కింద రైతు బరోసా డబ్బులుఇవ్వాలి, కానీ గత ప్రభుత్వ హయాంలో పెద్ద రైతులకు, రాళ్ళు రప్పలు, పడావు ఉన్న భూములకుడబ్బులు ఇచ్చారని, అవకతవకలు జరిగాయని విచారణ జరిపి ఇస్తామని చెబుతూనే కాలయాపన చేస్తుంది. ఖరీఫ్‌లో పంట రైతులు చేతికి వచ్చిన రైతు భరోసా జాడ లేదు. మంత్రివర్గ కమిటి నిర్ణయం వచ్చిన తరువాత వచ్చే యాసంగికి రైతు భరోసా ఆరువేలకు కుదించి ఎన్నో ఆంక్షలు పెట్టి సంక్రాంతి పండుగకు ఇస్తామని చెప్పి మళ్ళీ 26 జనవరికి ఇస్తామని ముఖ్యమంత్రి, రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటన చేశారు. ఐదవ విడతలో రెండు లక్షలు మాఫీ చేస్తామని చెబుతున్నా ఇంతవరకు సరైన నిర్ణయం లేదు. అందుకే రైతులు ఆశలు వదులుకున్నారు. కొందరికి సంతోషం కొందరికి విషాదం మిగులుతుందని రైతులుబాధ పడుతున్నారు. ఇలా ప్రభుత్వం నిలువునా మోసం చేస్తుందని అనుకోలేదని రైతులు తిట్టుకుంటున్నారు ఇదే నా రైతు సంక్షేమమా? లేక రైతు సంక్షోభమా? అని ప్రశ్నిస్తున్నారు. ఇలా ప్రభుత్వం రైతులను వేదిస్తే పుట్టగతులు ఉండవని తిట్టిపోస్తున్నారు. ప్రభుత్వ పనితీరు ఇదేనా.. వేలాది రూపాయలు ఖర్చు చేసి పంట పండిస్తున్నామని మద్దతు దరలేదు, రైతు భరోసా ఇంకా రాలేదు, రుణమాఫీ అందరికి కాలేదు, ఇది ప్రభుత్వ పనితీరు. ప్రభుత్వ నిర్ణయం ఎంటా ఉంటుందో చూడాలి...

## మరొకసారి జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో నిలపాలి..



ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :నిర్మల్ మండలంలోని మంజులపూర్ ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాధికారి పి.రామారావు సందర్శించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,పదో తరగతి విద్యార్థులు ప్రతిరోజు పాఠశాలకు క్రమం తప్పకుండా రావాలని,ఉదయం, సాయంత్రం వేళ నిర్వహించే ప్రత్యేక తరగతులకు హాజరుకావాలని,ఉపాధ్యాయులు చెప్పే అంశాలను జాగ్రత్తగా విని తమ సందేహాలు నివృత్తి చేసుకోవాలని,వారు నిర్వహించే ప్రత్యేక పరీక్షలు రాస్తూ,వెనుకబడిన విషయాల పట్ల పునరుచ్చరణ చేసుకోవాలని సూచించారు.గత రెండు సం.లు జిల్లా పదవ తరగతి ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం వచ్చిందని,ఇక మీరు కష్టపడితే ఈ సారి కూడా మనం మొదటి స్థానం సాధించి,హ్యాట్రిక్ నమోదు చేయగలం అని సూచించారు.పదో తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులను ప్రతీరోజు ప్రదోనోపాధ్యాయులు కూడా పర్యవేక్షించాలని,విద్యార్థులకు స్నాక్స్ అందించే ఏర్పాటు చేసుకోవాలని తెలపడం జరిగింది.పదవ తరగతికి బోధించే విషయ ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పరచి, విద్యార్థుల ఎఫ్ఎ నోటు పుస్తకాలు,నోట్ బుక్స్,ప్రాజెక్ట్ బుక్స్ పరిశీలించారు.అలాగే విద్యార్థుల ప్రగతిని తెలిపే మార్క్స్ జాబితా ను పరిశీలించారు. ఉపాధ్యాయులు కూడా పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరు.కావాలని,అత్యవసరమైతే తప్ప సెలవులు వినియోగించుకోరాదని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిద్ధ పద్మ,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి సైన్స్ ప్రదర్శనకు విద్యార్థి ఎంపిక



ప్రజాపక్షం/నిజాంసాగర్: నిజాం సాగర్ మండలంలోని అచ్చంపేట మోడల్‌స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.ఆకాష్ మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్లలో ఈనెల 8,9 తేదీల్లో జరిగిన సైన్స్ ఫెయిర్ ఇన్‌స్పైర్ మనక్ కార్యక్రమంలో పాల్గొన్నాడు. ఇం దులో గైడ్ టీచర్ ఎన్.జైపాల్‌సార్ ప్రోత్సాహంతో విత్తనాలు నాటే యంత్రాన్ని తయారు చేసి ప్రదర్శించడమే కాకుండా పరిశీలనకు విచ్చేసిన మంత్రి దామోదర రా జ నరసింహ ఆ యంత్రాన్ని పరిశీలించిసదరువిద్యార్థినిఅభినందించారు. గురువారం వెలువడిన పలితాల్లో ఆకాష్ జా తీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ కార్తీక సంధ్య తెలిపారు. ఆకాష్‌ను, గైడ్ టీచర్ జైపాల్‌నుప్రిన్సిపాల్‌తోపాటు ఉపాధ్యాయులు అభినందించారు.

## పరీక్షలకు సన్నద్ధం కావాలి

ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం చేస్తున్న పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీల విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు సన్నద్ధం కావలని జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి కుమార్ ఆదేశించారు. శుక్రవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి కార్యాలయంలో ప్రిన్సిపాళ్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. సంక్రాంతి సెలవుల అనంతరం చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. రాష్ట్ర ఇంటర్ బోర్డు కమీషనర్ ఆదేశం మేరకు 90 రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అవసరమైతే ప్రయోగశాలలో అవసరమైన ముడి పదార్థాలను సమకూర్చుకోవడానికి ఇంటర్ బోర్డు డబ్బులు సమకూరుస్తుందన్నారు. అర్థసంవత్సరం పరీక్షలలో వచ్చిన మార్కులను దృష్టిలో పెట్టుకుని వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక శిక్షణతో పాటు ఎంసెట్, ఎఫ్‌సెట్ తరగతులు కూడా నిర్వహించాలని ఆదేశించారు. ఇంటర్ మార్చి పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ కళాశాలలో తగిన చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాళ్లను ఆదేశించారు. కళాశాలకు హాజరు కానీ విద్యార్థులను కళాశాలకు రప్పించేందుకు చర్యలు తీసుకోవాలని, విద్యార్థులకు అర్థం కానీ సబ్జెక్టులను పదేపదే బోధించడం, పరీక్షలు నిర్వహించిన వారి భవిష్యత్తును తీర్చిదిద్దాలన్నారు. ప్రతి విద్యార్థి హాజరు పట్టికను నిర్వహించటంతో పాటు మార్కులను ప్రతి సబ్జెక్టులో పరిశీలించాలన్నారు.

## రాజన్న సేవలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

ప్రజా పక్షం /వేములవాడ : దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి శుక్రవారం వైకుంఠ ఏకాదశి సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఈవో వినోద్ రెడ్డి,ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామివారి దర్శనానంతరం అద్దాల మండపంలో అర్చకులు వేద పండితులు ఆశీర్వదించగా స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లడ్డూ ప్రసాదం అందజేశారు.

## వైకుంఠ ఏకాదశి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

ప్రజాపక్షం/బైంసా:బైంసా పట్టణంలోని లక్ష్మీ వెంకటేశ్వర ఆలయంలో నిర్వహించిన వైకుంఠ ఏకాదశి వేడుకల్లో ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించారు.ఉత్తర ద్వారా దర్శనమిచ్చిన శ్రీనివాసున్ని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వరుని కటాక్షం అందరికీ ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఆలయ మర్యాదలతో స్వాగతించి,శాలువాతో సత్కరించారు.

## మరమ్మతుల కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం..

ప్రజాపక్షం/ఖానాపూర్:ఖానాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.సబ్‌డివిజన్ ఏఈడీ బి.లక్ష్మణ్ నాయక్ అన్నారు.33 కె.వీ ఖానాపూర్,కడం,పెంబి,దస్తురాబాద్ ఫీడర్లకు మరమ్మతులు నిర్వహించడం జరుగుతుందని ప్రజలకు ఇబ్బంది చర్యలు చేపడుతున్నామన్నారు.మరమ్మతుల కొరకు ఫీడర్ల లైన్లకు తగిలే చెట్ల కొమ్మలను తొలగించడం,ఇతర సమన్వయ పనులను చేపట్టనున్నట్టు తెలిపారు.ఈ అసౌకర్యాన్ని అర్థం చేసుకొని ప్రజలు సహకరించాలని కోరారు.

## దేవరకోట ఆలయంలో డిసిసి అధ్యక్షుడు శ్రీహరి రావు పూజలు..

ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతనమైన దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కూచాడి శ్రీహరి రావు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామి వారిని దర్శించుకున్నారు.ఆలయ పూజరులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు.ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు.ఇందులో దేవరకోట ఆలయ చైర్మన్ కొండ శ్రీనివాస్,గండి రామన్న సాయిబాబా ఆలయ చైర్మన్ గంగోని భూరాజ్,నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్,నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్‌రెడ్డి,పట్టణ అధ్యక్షుడు నండదేడపు చిన్ను,గాజుల రవికుమార్,శమకూర రాము,ఆలయ ధర్మకర్తలు శెట్పల్లి సంతోష్,గుల్లే,రాజన్న,చిరంజీవి,నరేందర్,అం బాజీ ,పుప్పాల రాజేశ్వర్,తూప్రాన్ సురేష్, తదితరులున్నారు.

## మరో ఉద్దానం కాకుండా చూడండి..

ప్రజాపక్షం/నేరడిగొండ:నేరడిగొండ మండలంలోని గుప్తాల గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇంటికి ఒకరు కిడ్నీ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నారని గ్రామంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని జిల్లా హుమెన్ రైట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల తహసీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా హుమెన్ రైట్స్ ప్రతినిధులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ఉద్దానంల కాకుండా చూడలని గ్రామంలోని కలుషిత నీరు వారు తినే ఆహారపు అలవాట్లపై ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలు అవగాహన కల్పించాలని సమస్య తీవ్రతను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని మెడికల్ క్యాంపులను నిర్వహించి సంబంధిత వ్యాధి నిరాధణ పరీక్షలు జరపాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎన్టీ రమణ,వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ,జనరల్ సెక్రటరీ అమృత్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## జెడ్‌పిఎస్‌ఎస్ పాఠశాలలో మాక్ ఎలక్షన్స్..



**ప్రజాపక్షం/లోకేశ్వరం:**లోకేశ్వరం మండలంలోని పంచముడి ధర్మోర పాఠశాలలో మాక్ ఎలక్షన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల హెడ్మాస్టర్ సుభాష్ మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులచే పాఠశాలలోని ప్రతినిధుల ఎన్నికలు నిర్వహించడం జరిగిందని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.అని స్రవంతి స్కూల్ లీడర్ సాయి కిరణ్ గేమ్స్ లీడర్ చందు ఫుడ్ లీడర్ తదితరులు ఆయా శాఖలకు ఎన్నిక కావడం జరిగిందని నియామక పత్రాలు అందజేసి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శంకర్ నారాయణ గంగాధర్ అక్షయ్ తరుణ్ పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీలు

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :** సంస్కార భారతి ఇందూరు శాఖ ఆధ్వర్యంలో జనవరి 12 ఆదివారం హరిచరణ్ మార్వాడి పాఠశాలలో ముగ్గుల పోటీలు నిర్వహించడుతాయని డాక్టర్ గంట్యాల ప్రసాద్ తెలిపారు. దీనికి సంబంధించి కరపత్రాన్ని ఆవిష్కరించామన్నారు. ఈ పోటీలలో 18 సంవత్సరాల పైబడిన వారు గృహిణులు ఉపాధ్యాయులు పాల్గొనవచ్చన్నారు.

## క్యాలండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి :**తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక నూతన సంవత్సర క్యాలండర్ ఆవిష్కరణను జిల్లా విద్యాధికారి అశోక్ శుక్రవారం డీఈఓ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో లాల్ఇసంగ్, నవీన్, అజయ్ పాల్గొన్నారు.

## అపార్ నమోదు పూర్తి చేయాలి



**ప్రజాపక్షం/బోధన్:**బోధన్ పట్టణంలోని అన్నీ యాజమాన్య పాఠశాలల్లో అపార్ (ఆటోమేటిక్ పెర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) నమోదు పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి అశోక్ సూచించారు. బోధన్ ఉప విద్యాధికారి కార్యాలయంలో శుక్రవారం ఆయన బోధన్ మండలంలోని ప్రైవేట్, ఎయిడెడ్, సాంఘిక సంక్షేమ జ్యోతి బాపూలే మైనార్టీ పాఠశాలల, కళాశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాధికారి అశోక్ మాట్లాడుతూ.. ఈ నెల 25లోపు అపార్ పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రుల అంగీకార పత్రంతో పాటు ఆధార్ కార్డ్, పాఠశాల రికార్డుల ప్రకారం వివరాలు నమోదు చేసి అపార్ సంఖ్యను కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ నాగయ్య, సిఆర్‌పిలు విజయ్, రేఖ, శివానంద్ ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

## ముక్కోటి ఏకాదశికి పోటెత్తిన హరిహర క్షేత్రం

**ప్రజా పక్షం /వేములవాడ :** వేములవాడలో హరి హర క్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ, ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయ అర్చకులు విశిష్ట పూజలను నిర్వహించారు. అనంతరం పల్లకి సేవలో ఉత్తర ద్వార ప్రవేశం చేసి పెద్ద సేవపై అధిరోహణ ఆలయం చుట్టూ ప్రదక్షిణ అనంతరం రాజగోపురం వరకు చే రుకొని వైకుంఠ, ముక్కోటి ఏకాదశి మహోత్సవ విశిష్టత ప్రవచనము నిర్వహించారు.ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శనాన్ని కల్పించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారిని దర్శించుకున్నారు. ఆయన వెంట మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ స్వామి వారి సేవాకార్యక్రమంలోముక్కోటిఏకాదశి పురస్కరించుకొని పట్టణ ప్రముఖులు రాజన్న దర్శించుకుంటున్నారు.



**ఆర్మూర్ :**మండలంలోని చేపూర్ గ్రామంలో శుక్రవారం వెంకటేశ్వరస్వామి ఆలంయలో ఆర్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురకంటి చిన్నారెడ్డి, విడిసి అధ్యక్షుడు మేడిపల్లి శ్రీకాంత్‌లు వైకుంఠ ఏకాధశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి భక్తులు ఆలయాలకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, తాజా మాజీ సర్పంచ్ ఇందూరుసాయన్న, మాజీ ఉపసర్పంచ్ బిసి సెల్ ఆర్మూర్ మండల అధ్యక్షుడు కటికె శ్రీనివాస్, సొసైటీ మాజీ డైరెక్టర్ సారాంగి శాంతికుమార్, బొర్రన్న, దుబ్బాక సాయన్న, పట్నంభాస్కర్, కృష్ణస్వామి,



మేడిపల్లి గౌతమ్, ఆర్మూర్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

**నిజామాబాద్ ప్రతినిధి:**వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకుని వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తుల రద్దీ దృష్ట్యా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నగరంలోని గంగస్థాన్‌పేస్‌లోని ఉత్తర తిరుపతి, జండాగల్లీలని జండా బాలాజీ ఆలయం, ఆర్యగనర్ వెంకటేశ్వర ఆలయాల వద్ద భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ప్రజాప్రతినిధులు వివిధ పార్టీల నాయకలు స్వామివారిని దర్శించుకున్నారు.



**బోధన్:**బోధన్ పట్టణం, గ్రామాలలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని శక్కర్‌నగర్ శ్రీ కోదండ రామాలయం, నర్సిరోడ్ లోని బాలాజీ మందిరం, వెకంటేశ్వర కాలనీలోని వెంకటేశ్వర స్వామి మందిరం, శ్రీనివాస్ నగర్‌లోని లక్ష్మీ గోదా సమేత వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో గ్రామాలలోని ఆలయాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



**మోర్తాడ్:**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని మహా విష్ణువును నేరుగా దర్శనం చేసుకొనే మహాతరమైన పర్వదినం ముక్కోటి ఏకాదశి శుక్రవారం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైభోవోపేతంగా నిర్వహించారు. ఈ పర్వదినాన్ని మోర్తాడ్ గ్రామస్తులు, భక్తులు భారీగా పాల్గొని ఆలయంలో పూజలు నిర్వహించి, మొక్కులు తీర్చుకున్నారు.

**జగిత్యాల రూరల్ :** శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయాన్ని దర్శించుకున్న జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ దంపతులు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల నియోజవర్గ ఇన్చార్జి బోగ శ్రావణి, జగిత్యాల అర్బన్ మండల తహసీల్దార్ రాం మోహన్ దంపతులు తదితరులు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా అంబారిపేట్ శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందని,ఆ దేవ దేవుడి ఆశీస్సులు, నియోజవర్గ, మండల ప్రజానీకం పైన, తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని జగిత్యాల శాసనసభ్యులు డా.సంజయ్ కుమార్ తెలిపారు. వారి వెంట శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ కమిటి సభ్యులు, నాయకులు, ప్రజలు, పాల్గొన్నారు.



**లోకేశ్వరం:**లోకేశ్వరం మండలం బాగాపూర్ గ్రామ శివారులో గల రాజ్యలక్ష్మి సహిత లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో వైకుంఠ ఏకాదశి,ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉదయం లక్ష్మీ నారాయణ స్వామి మూలవిరాట్ కి పంచామృతాలతో అభిషేక పూజ,సహస్ర తులసి దళాలతో అర్చనా అలాగే లక్ష్మీ నారాయణ ఉత్సవ విగ్రహాలకు పంచోపనిషత్తులతో అభిషేక పూజ,సహస్ర తులసి దళాలతో ,పుష్పాలతో,అష్టోత్తర పూజ మహా హారతి కార్యక్రమాలు ఆలయ పూజారి నరసింహస్వామి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.భక్తులుపెద్దమొత్తంలో లక్ష్మీ నారాయణ దర్శించుకోవడం,భక్తిశ్రద్ధలతోపూజలునిర్వహించుకోవడం చే శారు.



**ఎడపల్లి:**వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఎడపల్లి మండలంలోని జైతాపూర్, ఏఆర్పీ క్యాంప్ గ్రామాలలోని రామాలయాలతో పాటు సారంగాపూర్, ఎన్‌సీఎస్ఎఫ్ రామాలయంలో శ్రీ రాముల వారి దర్శనానికి భక్తులు పోటెత్తారు. తెల్లవారుజాము నుంచే స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.



**ఎల్లారెడ్డిపేట :**మండలంలోని అన్ని ఆలయాలు ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా ఆలయాలు కిటకిటలాడాయి,శుక్రవారం పలు ఆలయాలు కిటకిటలాడాయి. గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.వేణుగోపాల స్వామిని ఎల్లారెడ్డిపేట సింగిల్విండో గుండారపు కృష్ణారెడ్డి,మాజి జెడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు దర్శించుకున్నారు.కార్యక్రమంలో వేణుగోపాల స్వామి కమిటి చైర్మెన్ **గడ్డం జితెందర్,ఎల్లారెడ్డిపేట గ్రామస్థులు పాల్గొన్నారు.**



**చందుర్తి :** మండలంలోని బండపల్లి గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి.ఆలయ అర్చకులు కొదమగుళ్ల శ్రీకాంతచార్యులు మాట్టాడుతూ గత నెల 16 వ తేది నుండి ఈ నెల 12 వ తేది వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహిస్తున్నామని అప్పటి వరకు ప్రతిరోజు తిరుప్పావై ప్రవచనాలు వినిపిస్తామని అన్నారు.

**పిట్లం/నిజాంసాగర్:**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు శుక్రవారం నాడు ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉం దని ఆయన ప్రజాపక్షంకు ఫోన్ ద్వారా తెలిపారు. నియోజకవర్గంలోఈయేడువర్షాలుసమృద్ధిగాకురిసిప్రజలు,పాడి పశువులు,పంటలుబాగుండాలనివేడుకున్నట్లు పేర్కొన్నారు.

## పాఠశాలను సందర్శించిన నాబార్డ్ ఎజిఎం

**ప్రజాపక్షం/బోథ్:**బోథ్ మండలంలోని జెడ్‌పిపిఎస్ కౌఠ(బి) పాఠశాలలో మన ఊరు మన బడిలో భాగంగా మంజూరై నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయిన పాఠశాల భవనాన్ని శుక్రవారం కౌఠ(బి) లో పర్యవేక్షించారు. దీనికి సంబంధించిన మిగితా నిధులను త్వరగా ఇప్పించేందుకు తాను కృషి చేస్తానని నాబార్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అబ్దుల్ రావుఫ్ తెలియజేశారు. ఇందులో భాగంగా మధ్యాహ్న భోజనాన్ని పర్యవేక్షించిభోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.భోజనశాల ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకోవాలని మధ్యాహ్న భోజన నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. సెక్టోరియల్ అధికారి నారాయణ 10వ తరగతి సిలబస్ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఫిజికల్ సైన్స్ సంబందించిన కొన్ని ప్రశ్నలు అడిగి సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులు బాగా చదివి మంచిమార్కులు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శశిధర్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుమల వెంకటేశ్వరుడిని దర్శించుకున అర్బన్ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:**ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో పవిత్రంగా వైకుంఠ ఏకాదశి పండగను జరుపుకుంటారన్నారు. ముక్కోటి దేవతల ఆశీర్వాదం తెలుగు రాష్ట్రాల ప్రజలపై ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో సంతోష ంగా ఉండేలా ఆశీర్వదించాలని శ్రీవారిని వేడుకున్నామన్నారు. తె లుగు రాష్ట్రాల ప్రజలందరికి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలిపా రు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం

**ప్రజాపక్షం/ముధోల్:**పార్టీ బలోపేతమే తన లక్ష్యమని మండల అధ్యక్షుడిగా ఎన్నికైన కోరి పోతన్న అన్నారు.పార్టీ జెండా మోసిన త నను గుర్తించిన పెద్దలు మండల అధ్యక్ష పదవి తనకు కేటాయించడం పట్ల ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఎన్నో ఏళ్లుగా ఒకే గూటి కింద ఉండి పదవుల కోసం,అధికారం కోసం తండ్లాడకుండా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా స్థిరంగా ఒకే జెండాను మోసి గత ఎన్నికలో పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి తండ్లాడకుండా ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా స్థిరంగా ఒకే జెండాను మోసి గత ఎన్నికల్లో పార్టీ గెలుపునకు అహర్నిశలు కృషి చేసానని తెలిపారు.తన కష్టాన్ని గుర్తించి బాధ్యతను అప్పగించినందుకు కృతజ్ఞతయంతో ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటూ రానున్న రోజుల్లో పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదేవిధంగా జిల్లా కౌన్సిల్ సభ్యునిగా ముధోల్ మాజీ ఎంపిటిసిదేవోజీ భూమేష్‌ను సైతం ఎంపిక చేశారు.వీరి ఎంపికను హర్షిస్తూ పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వరగంటి పోతన్న,బిజెపి యువ నాయకులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలని నిరసన

**ప్రజాపక్షం/ఖానాపూర్ :**ఖానాపూర్ మండలంలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు ఆశా వర్కర్ల నిరసన.ఆశ వర్కర్లు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో ఆశ వర్కర్ల వేతనాలు పెంచుతామని తెలిపారని,హామీలో తెలిపిన ప్రకారం తమకి 18 వేల కనీస వేతనంతో పాటు,పని భారం తగ్గించి ఆదివారం సెలవులు తమకు వర్తించప చేయాలని,అలాగే పల్స్ పోలియో వేసే సమయంలో వాటి ఖర్చులు కూడా తమకు అందేలా,ప్రభుత్వ హాస్పిటల్స్ లో తమకు ప్రత్యేక రెస్ట్ రూములు కేటాయించాలని అన్నారు.ఫిబ్రవరి నెలలో జరిగే అసెంబ్లీ బడ్జెట సమావేశాల్లో తమ యొక్క సమస్యలను పరిష్కరించి తమకు ఉద్యోగ భద్రత కల్పించాల ని అన్నారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అందుబాటులో ఎవరు లేనందున తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయ గేటుకు అతికించారు.ఈ కార్యక్రమంలోఆశా వర్కర్లు పాల్గొన్నారు.